తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
8 అక్టోబర్ 2025
Follow :





## కొమరం భీమ్ కు హైడ్రా ఘన నివాళి

**హైదరాబాద్, అక్టోబర్ 07 (జనంసాక్షి) :** ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు కొమురం భీమ్ అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే హైడ్రా కార్యాలయం లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి జరిగింది. ప్రపంచానికి ధర్మం, న్యాయం, సత్యం, సేవా మార్గాలను చాటిన శ్రీ రామాయణ మహాకావ్య రచయిత, ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్ ఆ మహనీయునికి నివాళు లర్పించారు.

# అక్రమార్కులను అడ్డుకోండి

- మల్లంపేట విజయలక్ష్మి విల్లాస్‌లో శ్రీ వినాయక రియల్టర్స్ పేరుతో మళ్లీ అక్రమ నిర్మాణాలు...
- సామాజిక కార్యకర్త ఆకుల సతీష్

**నిజాంపేట్ సెప్టెంబర్ 7( జనం సాక్షి) :** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని సర్వే నెంబర్ 170/3,4 గతంలో జివిఎస్ లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ నందు మళ్ళీ అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమి ఈసారి శ్రీ వినాయక రియటర్స్ పేరుతో ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లో నిర్మాణాలు కొనసాగుతున్నాయి ఈ మేరకు సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ నేతృత్వంలో మంగళవారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కి , ఎమ్మార్వో కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ మల్లంపేట గ్రామం, జివిఎస్ కాలనీ గతంలో బిల్డర్ విజయలక్ష్మి లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ పేరుతో అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో కత్వ చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్లో విల్లాస్ నిర్మాణాలు చేయడమే కాకుండా, అమాయకులైన ప్రజలకు అమ్ముకోవడం విల్లాస్ వారు కొనడం తర్వాత చెరువు ఎఫ్ఎల్ బఫర్ జోన్ లో హైడ్రా నేతృత్వంలో విల్లాల కూల్చివేతలు అందరికీ తెలిసిందే , అంతేకాకుండా ప్రభుత్వ భూమి , చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు చేసిన లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ యజమాని విజయలక్ష్మి పై పోలీస్ కేసు నమోదు , తోపాటు అరెస్టు చేయడం కూడా జరిగింది. కాలంగా స్తబ్దత కొనసాగిన, సంవత్సర కాలం కాగా ఇదే లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ చేపట్టిన జివిఎస్ కాలనీ నందు రోడ్డు నెంబర్ 11 - 10 మధ్యలో దాదాపు ఎకరం స్థలం నందు సర్వేనెంబర్ 170/3,170/4 సంబంధించిన ప్రభుత్వ భూమిలో టిఎస్‌బి పాస్ ఇన్స్టంట్ ఒక అనుమతితో ఆరు విల్లాస్ నిర్మాణలు గత నెల రోజులుగా జరుగుతున్నాయి. కాకుంటే ఈసారి శ్రీ వినాయక డెవలపర్స్ పేరుతో కొనసాగుతున్న పరిస్థితి. 3విల్లాల నిర్మాణానికి టీఎస్ బి పాస్ ఇన్స్టంట్ ద్వారా అనుమతులు పొందడం, మళ్ళీ ఏమైందో తెలియదు మున్సిపల్ అధికారులు వాటిని రద్దు చేయడం జరిగింది. ఈ రోజువారికి ఒక అనుమతితో శ్రీ వినాయక రియాల్టర్స్, డెవలపర్స్ పేరుతో అనుమతులు పొంది నిర్మాణం ఏ విధంగా చేస్తున్నారో మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే కొనసాగుతున్నాయని స్థానిక ప్రజలు బహిరంగంగానే తెలియజేస్తున్నారు. దీనిపై అధికారులే సమాధానం తెలియపరచాలిసి ఉంటుందని తెలిపారు..

సర్వే నెంబర్ 170/3 సర్వేనెంబర్ 170/4 నందు ప్రభుత్వ భూమి కలదు, గతంలో ఇదేవిధంగా సరైన అనుమతులు ఉండకుండా ప్రభుత్వ భూమి చెరువులో నిర్మాణాలు, కొనుగోలు చేసిన ప్రజలు పడిన ఇబ్బందులు చూసిన మున్సిపల్ రెవెన్యూ అధికారులు ఒకే ఒక తప్పుడు అనుమతితో ఆరు విల్లాల నిర్మాణం జరుగుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కావున తక్షణమే అనుమతుల్లేని తప్పుడు అనుమతులు, ప్రభుత్వ భూమి కత్వ చెరువు బఫర్ జోన్ నందు నిర్మాణాలు చేస్తున్న శ్రీ వినాయక రియాల్టర్స్ , డెవలపర్స్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయడమే కాకుండా, ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని ప్రభుత్వ భూమిలో నిర్మాణాల చేసిన శ్రీ వినాయక రియాల్టర్స్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాల ని, లేనియెడల గతంలో విజయలక్ష్మి విల్లాస్ కొనుక్కుని ప్రజలు పడిన కష్టాలు మరొకసారి పునరావత్తమ అయ్యే అవకాశం ప్రజలకు రాకూడదని వెంటనేపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చందు, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని కలిసిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నిజాంపేట్ సెప్టెంబర్ 7( జనం సాక్షి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. పుట్టినరోజు పర్వదిన సందర్భంగా విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ నందినగర్ నివాసం చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంబిపూర్ కృష్ణను శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## రెడ్డి జన సంఘం భవన నిర్మాణం ప్రారంభించాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, అక్టోబర్ 7 (జనంసాక్షి):** రెడ్డి సామాజిక వర్గం ఐక్యంగా ముందుకు సాగాలనే సంకల్పంతో సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటూ, భవిష్యత్ లో మరింత అభివృద్ధి దిశగా కృషి చేయాలని మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అల్వాల్ సర్కిల్‌లోని తోట పెంటా రెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన రెడ్డి జన సంఘం సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మచ్చ బొల్లారంలో రెడ్డి జన సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానని, మచ్చ బొల్లారంలో రెడ్డి కుల సంఘ భవన నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రతిపాదించారు. ఈ రెడ్డి భవనం పేద ప్రజలకు ఎల్లవేళల ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. కుల సంఘ ఐక్యతను ప్రతిబింబించే ఈ సమ్మేళనం, భవిష్యత్‌లో సామాజిక శ్రేయస్సు కోసం మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జన సంఘ సభ్యులు గుమ్మడి ఆనంద్ రెడ్డి, కౌకుంట్ల శ్రీధర్ రెడ్డి, తోట దశమంత రెడ్డి, తోట రాజేందర్ రెడ్డి, సాదా ఇంద్రసేనారెడ్డి, సామల సత్తిరెడ్డి, అంజి రెడ్డి, బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నిమ్మ కృష్ణ రెడ్డి, మేట్టు రాజశేఖర్ రెడ్డి, కౌకుంట్ల వెంకట్ రెడ్డి, తోట నరేందర్ రెడ్డి, వంగా పెంటా రెడ్డి, రాజేందర్ రెడ్డి, ముత్యం రెడ్డి , భూపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే ప్రాధాన్యం

### తక్షణ చర్యలతో పరిష్కారం దిశగా అడుగులు : కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్ నగర్, అక్టోబర్ 07 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ లోని ఇందిరానగర్ లో డ్రైయినేజీ వ్యవస్థ బ్లాక్, వర్షం పడితే రోడ్డు పై నీరునిలిచి రాకపోకలకు ఇబ్బందులు, పవర్ బోర్, హ్యాండ్ పంప్‌లు పనిచేయకపోవడం వంటి సమస్యల పై స్థానిక ప్రజల ఫిర్యాదుల నేపథ్యం లో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్వయంగా వచ్చి హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మేనేజర్ ప్రేమ్ కుమార్ తో కలిసి సమస్యలను విశ్లేషించి, తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైయినేజీ, నీటి సమస్యలను పరిష్కరించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వర్షపు నీరు పోయే స్టార్మ్ వాటర్ లైన్ లో పూడికను తీయాలని సంబంధిత అధికారులకు వారు తెలిపారు. వెంటనే పవర్ బోర్, హ్యాండ్ పంప్‌ల మరమ్మతులు చేపట్టేలా సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు వెంకటేష్ గౌడ్, ధన్ పాల్ గౌడ్, సివరేజ్ సూపర్వైజర్ సక్రు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత



**కేశంపేట, అక్టోబర్ 7 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్నేకోట యాదోజీ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు , బీఆర్ఎస్ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్‌లు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి , కర్నెకోట శ్రీనివాస్, కర్నెకోట బంధు లాల్, కర్నేకోట నరేష్ , మహమ్మద్ , సత్యం గౌడ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**తాండూరు అక్టోబర్ 7(జనంసాక్షి):** వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం వాల్మీకి నగర్ లో కొలువుదీరిన వాల్మీకి ఆలయంలో మహర్షి వాల్మీకిని వాల్మీకి నగర్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ భరత్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భరత్ రెడ్డి మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి మన సమాజానికి చూపిన మార్గం సత్యం, ధర్మం, న్యాయం పట్ల నిలబడే శాశ్వత సందేశం అని పేర్కొన్నారు. ఆయన వాల్మీకి మహర్షి ఆచారాలు, విలువలు ప్రతీ మనిషి జీవితంలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## నందివనపర్తి ఎంపీటీసీ అభ్యర్థి గా కొంగరి లింగం



**యాచారం, అక్టోబర్7 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమంలో యాచారం మం డలంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ లాఠీ దెబ్బలకు సైతం తట్టుకున్నారు. మండలంలోనే పెద్ద గ్రామ పంచాయతి అయిన నంది వన పర్తిలో ఎంపీటీసీ అభ్యర్థిగా 2 మార్లు పోటీ చేశారు. పేదరికం కారణం, దళిత నాయకుడు కావడంతో 2 సార్లు ఓటమి చెందారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ నంది వనపర్తి ఎంపీటీసీ అభ్యర్థిగా నన్ను ఎంచుకుంటే బరిలో నిల్చోవాలని కోరుకుంటున్నాను. నందివనపర్తి ప్రజల సానుభూతి నా పై ఉందని నమ్మ కంతో మండల పార్టీ అధిష్టానంకి నా పేరు ఇచ్చాను. పార్టీకి, పార్టీ నిర్ణయా నికి ఎల్లవేళ కట్టుబడి ఉంటానని, కష్టపడి చేస్తూ ముందుకు వెళ్తానని అన్నారు.



**ఉప్పల్ అక్టోబర్ 07 (జనంసాక్షి): ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు రకాల వస్తువులను దాతల సహాయం చేశారు.ఉప్పల ఎస్ ఐ చిరంజీవతో కలిసి దాత సాకేత్ పాఠశాలకు రాత బోర్డులు,కుర్చీలు, నీళ్ల క్యాన్లు, చెత్త డబ్బాలు, ఫ్రిడ్జ్ పలు రకాల స్కూల్ స్టేషనరీ అలారంతో పాటు పలు రకాల వస్తువులను అందించారు.**

## దత్తాత్రేయ స్వామి కరుణా కటాక్షాలతో సర్వం సుభిక్షంగా ఉండాలి

- అన్ని దానాల కన్నా అన్నసమర్పణగొప్పది
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్



**తాండూరు అక్టోబర్ 7(జనంసాక్షి):** శ్రీ దత్తాత్రేయు ని కరుణా కటాక్షాలతో సర్వం సుభిక్షంగా ఉండాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు.మంగళవారం పౌర్ణమి సందర్భంగా ఖాన్ గాపూర్ లో వెలిసిన శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ,మరియు మాజీ ఎమ్మెల్యేహనుమంతరావు తోకలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి మరేన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేస్తూ ఘనంగా సన్మానించారు.పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నసమర్పణ నిర్వహించారు .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ పౌర్ణమి పురస్కరించుకొని అన్నసమర్పణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాలకన్నా అన్నసమర్పణ గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ప్రతి నెల పౌర్ణమి రోజు శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకో వడం జరుగుతుందని వెల్లడించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఉప్పల్ అక్టోబర్ 07 (జనంసాక్షి):** ఉప్పల్ చిల్కానగర్ డివిజన్ లో 1 కోటి 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి కార్పోరేటర్ బన్నాల .అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.చిల్కానగర్ డివిజన్లో ఇందిరానగర్, సీతారామ కాలనీ, సాయిరాం నగర్ కాలనీ, మరియు రాఘవేంద్ర నగర్ కాలనీలో 1 కోటి 20 లక్షల రూపాయల సిసి రోడ్ల పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కా నగర్ డివిజన్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని డివిజన్లోని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దశలవారీగా ఒక ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని ప్రతినిత్యం ప్రజలతో మమేకమై పనులు చేస్తున్నారని వారిని అభినందించారు అదేవిధంగా డివిజన్లో సుమారు 80% పనులు పూర్తి అయినాయని మిగతా 20 శాతం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లో కార్పొరేటర్ ఎలక్షన్లో మరియు ఎమ్మెల్యే ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని డివిజన్ కి పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవా దాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పలు కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కంచ ఐలయ్య జన్మదినంతో

### చిత్రపటం బహుకరణ



**రాజేంద్రనగర్,అక్టోబర్ 7 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ లోని పీవీ నరసింహారావు విద్యాలయంలో కాలేజ్ ఆఫ్ పశు వైద్య కళాశాల మామునూర్ లో పశు పునరుత్పత్తి విభాగంలో ప్రొఫెసర్ గా విభాగ అధిపతిగా విధులు నిర్వహిస్తూన్న ప్రొఫెసర్ కంచ ఐలయ్య మార్గనిర్దేశకులని ప్రొఫెసర్ లాకావత్ రామ్ సింగ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన చిత్రపటాన్ని గీసి తన 73వ జన్మదిన సందర్భంగా రామ్ సింగ్ అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్ సామాజిక ఉద్యమ కర్తగా, అంబేద్కర్ భావజాలాన్ని, దళిత బహుజన హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్‌ని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ కమిటీకి అడ్వైజర్‌గా రాహుల్ గాంధీ నియమించారని ఆయన తెలిపారు.

## యాచారం జడ్పీటీసీ బరిలో కొండాపురం శ్రీశైలం ?



**యాచారం, అక్టోబర్7(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయగానే అన్ని పార్టీలు అలర్ట్ అయ్యాయి. రిజర్వేషన్లు ఖరారు కాగానే పొలిటికల్ పార్టీల న్నీ ఒక్కసారిగా హీట్ పెంచాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ముందుగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ సహా బీఆర్ఎస్, బీజేపీలు యాచారం జడ్పీటీసీ పీఠం కైవసం చేసుకోవాలని కన్నేశాయి. యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మండలంలోనే మేజర్ గ్రామ పంచాయతీకి బీఆర్ఎస్ పార్టీకి గ్రామ శాఖ అధ్యక్షుడు కొండాపురం శ్రీశైలం యాచారం జడ్పీటీసీ బరిలో ఉంటానని ధీమా వ్యక్తం చేశారు.చదువులో ఎంతో చురుకుగా ఉన్న శ్రీశైలం డిగ్రీ పూర్తి చేసి, రియల్ ఎస్టేట్ రంగం వైపు వెళ్లాడు. తన స్వశక్తితో ఎదిగి తక్కువ సమయంలో రియల్ రంగంలో రాణించి తన మార్కును చూపించాడు. బీఆర్ఎస్ పార్టీలో విధేయుడుగా ఉంటూ పార్టీ అన్నికార్యక్రమాల్లో చురుకుగా పాల్గొం టున్నానని తెలిపారు. యాచారం జెడ్పిటిసి కోసం పోటీ చేయడంలో తనకు అన్ని అర్హతలు ఉన్నాయని అన్నారు.

## భారతావనికి ఆదర్శప్రాయుడు

### వాల్మీకి మహర్షి

- మున్సిపల్ కమిషనర్ యాదగిరి



**తాండూరు అక్టోబర్ 7(జనంసాక్షి):** భారతావనికి ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి అని మున్సిపల్ కమిషనర్ యాదగిరి అన్నారు.. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యాదగిరి ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యాదగిరి మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని మానవాళికి అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని అన్నారు. వాల్మీకి మహాకవి విరచిత రామాయణ ఇతిహాసం.. సదా అనుసరణీయం ఆదర్శ ప్రాయ మన్నారు. అఖండ భారతావనికి ఆదర్శప్రాయుడై నిలిచిన.. లోకభి రాముని దివ్యచరితను లోకొత్తరం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని తెలిపారు. కృషి ఉంటే మనుషులు.. రుషులవుతారు. మహాపురుషులవుతారన్న మాటలకు వాల్మీకి మహర్షి జీవితం ఒక ప్రత్యక్ష నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్ఐ రాములు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# సిజెఐ బి.ఆర్.గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ సిపిఐ ఆధ్వర్యం లో నిరసన

**హయత్ నగర్, అక్టోబర్ 07 (జనంసాక్షి):** హయత్‌నగర్ భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు ఆందోజు రవీంద్ర చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి లు హాజరై, తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థ పై దాడి చేయడమే అని వారు అన్నారు. మతం పేరుతో, మతం ముసుగులో ఇలాంటి దాడులు జరిగితే ప్రజలు ఊరుకోరు అని వారు హెచ్చరించారు. ఎవరైతే దాడి కి పాల్పడ్డారో ఆ వ్యక్తి కి వెంటనే దేశ పౌరసత్వాన్ని రద్దు చేసి, జీవిత ఖైదీ చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నే సుజాత, మన్సురాబాద్ డివిజన్ కార్యదర్శి కందుల సుధాకర్, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన



కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు మండల కార్యదర్శి సరిత, వివిధ శాఖ కార్యదర్శులు శోభ, అరుణ, సౌజన్య, సుమతి, రజిత, కళ్యాణి, శివ జ్యోతి, జ్యోతి, డి హెచ్ పి ఎస్ నియోజకవర్గ కార్యదర్శి పొల్సాయి సురేందర్, డీ హెచ్ పీ ఎస్ మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా దారుల నుండి కాపాడండి



**చేవెళ్ల, అక్టోబర్ 07 (జనంసాక్షి):** ప్రభుత్వ భూములను కబ్జా దారుల నుండి కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.ప్రభు లింగం కోరారు. చేవెళ్ల మండలంలోని న్యాలట గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 240 గల భూమిని కొంతమంది భూకబ్జాదారులు, కొంతమంది రాజకీయ నాయకులు కబ్జా చేసి క్రయవిక్రయాలు చేస్తున్నారని, అసలైన నిరుపేదలకు కేటాయించబడిన ఇండ్ల స్థలాలు కబ్జాకు గురి అవుతున్నాయని మంగళవారం రామన్నగూడెం సిపిఐ గ్రామ కార్యదర్శి పాపయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని ప్రభుత్వ భూమిని కబ్జా దారుల నుండి కాపాడాలని ప్రభుత్వ అధికారులు వెంటనే ఆస్థలాన్ని పరిశీలించి గతంలో ప్రభుత్వము ఎవరెవరికి పట్టాలు ఇచ్చినారో వాటిని పరిశీలించి ఇండ్లు లేని నిరుపేదలకు కేటాయించాలని కోరుతూ స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం.సుధాకర్ గౌడ్, ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ, గ్రామ శాఖ కార్యకర్తలు కిష్టయ్య, అంజయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సాహస వీరుడు...యాలాల్ ఎస్సై విఠల్ రెడ్డి



**తాండూరు అక్టోబర్ 7 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా యాలాల మండలం విశ్వ నాథ్ పూర్ వాగులో గల్లంతై మృతి చెందిన శవాన్ని యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తన ధైర్యసహసాలతో శవాన్ని ఒడ్డు కు తీసుకువచ్చారు. దీంతో మండల ప్రజలతో పాటు తదితరులు ఎస్ఐ విఠల్ రెడ్డి సాహసానికి ఫిదా అయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం యాలాల మండలం విశ్వనాథ్ పూర్ గ్రామానికి చెందిన పకీరప్ప (17) కట్టెలు తీసుకుని వస్తానని వెళ్లి తిరిగి రాకపో వడంతో మృతిని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సోమవారం విశ్వనాథ్ పూర్ వాగులో ఓ వ్యక్తి శవమై తేలి ఉన్నాడని సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. దీంతో వాగులో పకీరప్ప శవాన్ని యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి తన ధైర్య సాహసాలతో ఒడ్డుకు తీసుకొచ్చారు అనంతరం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్టార్టం నిర్వహించినట్లు తెలిపారు.

# సిజెఐ గవాయి మీద దాడిని

## తీవ్రంగా ఖండిస్తున్నాం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్7 (జనంసాక్షి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అఖిలపక్ష నాయకులు అన్నారు. తుర్కయంజాల్ బీఎస్పీ నాయకులు మేతరి కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిన్న జరిగిన సంఘటన భారత రాజ్యాంగం మీద దాడి అని, అత్యున్నత న్యాయస్థానంలో అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి మీద దాడి అంటే ఈ దేశం మీద దాడి అని, సనాతన ధర్మం పేరు మీద రాకేష్ కిషోర్ అనే లాయర్ చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రధాన న్యాయమూర్తి దళితుడు అయినందున, మనువాదం తలకెక్కిన వ్యక్తి బూటు విసిరేసాడని, ఈ చర్య ను తీవ్రంగా ఖండిస్తూ నిందితుడిని కఠినంగా శిక్షించేలా భారత ప్రభుత్వం చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒరుగంటి యాదయ్య , బచ్చిగల్ల రమేష్ , పట్నం రమేష్ , వినోద్ , సాయి , భగత్ తదితరులు పాల్గొన్నారు.

# మణెమ్మ మృతి పట్ల పట్నం ప్రగాఢ సానుభూతి

- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు అక్టోబర్ 7(జనంసాక్షి):** మణెమ్మ మృతి పట్ల పట్నం ప్రగాఢ సానుభూతి తెలిపారు.మంగళవారం పెద్దేముల్ మండల్ గాజీపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణ రెడ్డి సతీమణి మణెమ్మ పార్థివదేహానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డిపూల మాల వేసి నివాళులు అర్పించారు. మణెమ్మ మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలిపి కుమారులు పి. వేణుగోపాల్ రెడ్డి,రాంచంద్రారెడ్డి రెడ్డి లకు మనోధైర్యం కల్పించారు. పట్నంతో పాటు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,మారేపల్లి మాజీ సర్పంచ్ పట్లోళ్ల బల్వంత్ రెడ్డి,కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్ పటేల్,మాజీ సర్పంచ్ నక్కల బంధయ్య,శివానందం డివై నర్సిములు,మాజీ వైస్ ఎంపీపీ గొల్ల లక్ష్మణ్, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గేమ్యా నాయక్, మాజీ సర్పంచ్ మధు,బిర్కెట్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

# మనిషి నుండి మహర్షిగా మారిన వాల్మీకి జీవితం ఆదర్శప్రాయం

- బిజెపి జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్



**తాండూరు అక్టోబర్ 7(జనంసాక్షి):** మనిషి నుండి మహర్షిగా మారిన వాల్మీకి జీవితం ఆదర్శప్రాయ మనిబిజెపి జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్ పేర్కొన్నారు .మంగళవారం బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వాల్మీకి జయంతి కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు హైమ రెడ్డి మాజీ యువ మోర్చా రాష్ట్ర నాయకుడు విక్రమ్ రెడ్డితో కలిసి పాల్గొన్న, వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి నుండి మహర్షిగా మారి యుగాల నుండి తరతరాలకు ఆదర్శప్రాయులుగా నిలిచిన మహోన్నత మహర్షిని నేడు ప్రతీ ఒక్కరు వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు హైమ రెడ్డి, మాజీ యువ మోర్చా రాష్ట్ర నాయకుడు విక్రమ్ రెడ్డి , జిల్లాలో అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ , మండల అధ్యక్షులు విజయ్ కుమార్ వడ్ల , గోపాల్ లాలయ్య ,యువ నాయకులు కుర్వ జగదీష్, పార్టీ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# హింసను సనాతన ధర్మం ఒప్పుకోదు...

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7 (జనంసాక్షి):** మతం పేరుతో హింసను సనాతన ధర్మం కూడా ఒప్పుకోదని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి పై న్యాయవాది దాడి చేయడాన్ని నిరసిస్తూ సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లోని హమాలి అడ్డ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమా మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని మతంతో ముడి పెట్టొద్దని దాడికి పాల్పడ్డ న్యాయవాదిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత హిందూ మతం ముసుగులో దాడులను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇది కేవలం న్యాయమూర్తి పై జరిగిన దాడి కాదని భావవ్యక్తీకరణ పై జరిగిన దాడిని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరి నాథ్, కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, నాయకులు శ్రీనివాస్, దేవేందర్, నాగేశ్వర్, శ్రీనివాసులు, జంబు తదితరులు పాల్గొన్నారు.






**కాప్రా(జనంసాక్షి):** అభివృద్ధి పనులు నాణ్యత ప్రాణాలు పాటిస్తూ తొలిన పనుల ను పూర్తి చేయాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్‌లోని బివిఎన్ రెడ్డి కాలనీలో జరుగుతున్న 400 మీటర్ల రహదారి పనులను, విఆర్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీలో సీయుజిడి పనులను అధికారులు తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బివిఎన్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు దామోదర చారి, కాల్ నివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌర్ణమి సేవతో ఆనందం పంచుతున్న

## లయన్స్ సభ్యులు

**అల్వాల్, అక్టోబర్ 7 (జనంసాక్షి):** లయన్స్ క్లబ్ ఆఫ్ మేడ్చల్, విక్రంపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం అల్వాల్ లోతుకుంట గణేష్ ఆలయం వద్ద పాదచారులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఉప్మాతో అల్పాహారం అందిస్తూ ప్రతి పౌర్ణమి రోజు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం తమకు ఆనందంగా ఉంటుం దని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ బాలసుధన్, అరవింద్, నాజ్, శ్రీరాములు, బాలరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర వర్షాలతో
## గండిపేట జలాశయం 6 గేట్లు ఎత్తివేత

రాజేంద్రనగర్,అక్టోబర్7(జనం సాక్షి) : నిరంతర వర్షాలతో జంట జలాశయాలైన గండిపేట (ఉస్మాన్ సాగర్) హిమాయత్ సాగర్ జలాశయాలు నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుతుండడంతో జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా నీటిని దిగువకు వదులుతున్నారు. మంగళవారం సాయంత్రం ఏడు గంటల వరకు గండిపేట (ఉస్మాన్ సాగర్) పూర్తి స్థాయి నీటిమట్టం 179 అడుగులు ఉంది.ప్రస్తుతం 1789.30 అడుగుల వరకు చేరుకుంది. జలాశయం లో ఇన్ఫ్లో 2600 క్యూసెక్కుల వరద వచ్చి చేరగా, 6 గేట్ల ద్వారా అడుగులు ఎత్తి 2023 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదిలారు.మరోవైపు మధ్యాహ్నం 3 గంటల సమయంలో హిమాయత్ సాగర్ కు ఇన్ఫ్లో పెరుగుతుండడంతో జలాశయం నిండిపోకుండా ఉండేందుకు, అవుట్ ఫ్లో 2500 క్యూసెక్కుల నీటిని పెంచుతున్నారు.

# ఆల్వాల్ ఏటీసీ సెంటర్ పరిశీలించిన మేడ్చల్ కలెక్టర్

### పెండింగ్ పనులను పూర్తి ఆదేశం

**అల్వాల్, అక్టోబర్ 7(జనంసాక్షి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆల్వాల్‌లోని ఐటిఐ కాలేజ్‌లో కొత్తగా ప్రారంభమైన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ని పరిశీలించారు. ఈ సందర్భంగా, ఏటీసీ సెంటర్‌లో పెండింగ్‌లో ఉన్న ఏసీ ఫిట్టింగ్, కంప్యూటర్ ఇన్స్టాలేషన్ వంటి పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ సెంటర్‌లోని మిషనరీ, తరగతి గదులను పరిశీలించి, మొత్తం విద్యార్థుల సంఖ్య, వివిధ ట్రేడ్ల వివరాలు, ఒక్కొక్క ట్రేడ్‌లో సరిపడా బోధన సిబ్బంది ఉన్నారా అనే విషయాలను ఆరా తీశారు.



అలాగే, టెక్నాలజీ కోర్సులలో ప్రాక్టికల్ మరియు థియరీ క్లాసులు సక్రమంగా నిర్వహించబడుతున్నాయా అని కూడా తెలుసుకున్నారు. ఈ సమయంలో బోధన సిబ్బంది సెంటర్‌లో వర్క్ షాప్ రూఫ్ లీకేజ్ ఉన్నదని, పారిశుద్ధ్య సిబ్బంది కొరత ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి తదుపరి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ పర్యటనలో డివో శేఖర్ రెడ్డి, సూపరింటెండెంట్ శైలజ, బోధన సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డడి కృషి.. డాక్టరేట్‌తో గురుకుల టీచర్‌గా సత్తా

- హెచ్‌సియు నుంచి పీహెచ్‌డీ పట్టా
- కఠిన పరీక్షల్లో అర్హత
- అంతర్జాతీయ సదస్సుల్లో పత్రసమర్పణ
- గురుకుల ఉపాధ్యాయుడిగా ఎంపిక




**హైదరాబాద్, అక్టోబర్ 8(జనంసాక్షి) :** కృషివుంటే మనసులు రుషులవుతాయని గిరిజన బిడ్డడు విట్టల్ రాథోడ్ మరోసారి నిరూపించాడు. దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (హెచ్‌సియు) నుంచి పీహెచ్‌డీ పట్టా సాధించి తన సత్తా చాటాడు. మంగళవారం గచ్చిబౌలిలోని బ్రహ్మ కుమారీస్ శాంతి సరోవర్ ఆడిటోరియంలో హెచ్‌సియు ఆధ్వర్యంలో జరిగిన 25వ కాన్వొకేషన్‌లో వైస్ ఛాన్సలర్ బి.జె. రావు చేతుల మీదుగా విట్టల్ పీహెచ్‌డీ (ఎడ్యుకేషన్) పట్టా అందుకున్నాడు. బషీర్‌బాద్ గ్రామం, మండలానికి చెందిన విట్టల్ రాథోడ్, తల్లి నాగి బాయి, తండ్రి రాము నాయక్‌ల రెండో కుమారుడు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన విట్టల్, తల్లి ప్రోత్సాహంతో చదువును కొనసాగించాడు. బషీర్‌బాద్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి (2005), తాండూరులో ఇంటర్ (2007), డిగ్రీ (బీఏ, 2012), ఎంఏ (ఇంగ్లిష్, 2017)ను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి పూర్తి చేశాడు. అలాగే, తెలంగాణ యూనివర్సిటీ, నిజామాబాద్ నుంచి జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్‌లో పీజీ (2012) పూర్తి చేశాడు. ఆ తర్వాత ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (బీఎడ్, 2015), ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు నుంచి మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎంఎడ్) రెగ్యులర్ విధానంలో పూర్తి చేశాడు.

2020లో హెచ్‌సియు నిర్వహించిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూలో ప్రతిభ చాటి అడ్మిషన్ సాధించాడు. అదే క్రమంలో యూజీసీ నిర్వహించే అత్యంత కఠినమైన యూజీసీ–నెట్ (ఎడ్యుకేషన్) పరీక్షలో అర్హత సాధించి, రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యాడు. ఈ ఫెలోషిప్‌లో భాగంగా ఐదేళ్లపాటు నెలకు రూ.53 వేలు మంజూరయ్యాయి. పీహెచ్‌డీలో భాగంగా జాతీయ, అంతర్జాతీయ సెమినార్లు, కాన్ఫరెన్స్‌లలో పేపర్ ప్రజెంటేషన్లు, పబ్లికేషన్లు సాధించాడు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్), న్యూఢిల్లీ ఆర్థిక సహకారంతో 2023 జనవరిలో దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్‌లో 'బ్లెండెడ్ లెర్నింగ్: ప్రభావవంతమైన అభ్యాసానికి హైబ్రిడ్ బోధనా నమూనా' అనే అంశంపై పత్రసమర్పణ చేశాడు. హెచ్‌సియు ఎడ్యుకేషన్ విభాగంలో కేరళకు చెందిన డాక్టర్ గీతా గోపీనాథ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో 'స్వదేశీ విద్యార్థుల జీవన నైపుణ్యాలు, నియంత్రణ స్థితికి సంబంధించి ద్వితీయ స్థాయిలో మానసిక సామాజిక సామర్థ్యం' అనే అంశంపై ఐదేళ్లు పరిశోధన చేసి, 2024 జూన్‌లో థీసిస్ సమర్పించాడు. 2025 ఫిబ్రవరిలో హెచ్‌సియు నిర్వహించిన వైవా–వోస్ పరీక్షలో ప్రతిభ చాటడంతో డాక్టరేట్ ప్రకటించారు.

పీహెచ్‌డీ చేస్తూనే, 2023లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గురుకుల పరీక్షలో టీజీటీ (ఇంగ్లిష్) పోస్టుకు ఎంపికై, చిరకాల వాంఛ అయిన ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాడు. ప్రస్తుతం కొడంగల్ సమీపంలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్, దౌల్తాబాద్ బాలుర గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. తన కృషి, పట్టుదలతో గిరిజన సమాజానికి ఆదర్శంగా నిలిచిన విట్టల్ రాథోడ్, విద్యా రంగంలో తన పరిశోధనతో సామాజిక న్యాయానికి దోహదపడాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.

# మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల సహా అధికారి సమావేశం.



**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి) :** రాష్ట్రంలో ఎన్నికల సందడి మొదలు కావడంతో జిల్లా ఎన్నికల అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. ఇందులో భాగంగానే జిలేడు చౌదరిగుడా ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఇందులో ఓటర్లకు కావలసిన కనీస సదుపాయాలు ఉన్నాయా అని జిల్లా ఎన్నికల అధికారి సమావేశంలో చర్చించారు. ఎన్నికలు జరిగిన రోజు సిబ్బందితోపాటు ఎన్నికల యంత్ర పరికరాలు బస్సులో తరలించే విధంగా సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశంలో చర్చించుకోవడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి పేర్కొన్నారు. జోనల్ అధికారులు తీసుకోవలసిన జాగ్రత్తలపై వారు ఇవ్వాల్సినరిపోర్ట్ పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజుకు ముందు ఎన్నికల సిబ్బంది మెటీరియల్తో బస్సులో ఎన్నికల రిసెప్షన్ కేంద్రానికి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రిటర్నింగ్ అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. పంచాయతీ రాజ్ చిలుకూరి శ్రీనివాస్. ఏవో రాజేందర్ రెడ్డి. వంశీకృష్ణ. ఏఈ ఇరిగేషన్ ఓంకార్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయ్యాలి


### -మూడుచింతలపల్లి నూతన కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్‌ను సన్మానించిన తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట్ ( జనంసాక్షి) :** మూడుచింతలపల్లిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయ్యాలని, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రవేశ పెడుతున్న వలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని టిపిసిసి ఉపాద్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన ఉద్దమర్రి మాజి సర్పంచ్ దోసకాయల వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు చేరే విదంగా మున్సిపల్ అధ్యక్షుడు, కార్యకర్తలు కృషి చేయ్యాలని పిలుపునిచ్చారు. మాజి ఎంఎల్ఏ మలిపెద్ది సుదీర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవు లు నూతన అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, శామీర్ పేట్ మండల ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగరావు, వర్కింగ్ ప్రసిడెంట్ బండి జగన్నాదం, కాంగ్రెస్ గ్రామాధ్యక్షు డు తుంకి వెంకటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, మాజి ఉపసర్పంచ్ శ్రావణ్ కు మార్ గుప్త, శామీర్ పేట వర్కింగ్ ప్రసిడెంట్ చాట్టపల్లి నర్సింగరావు, మాజి ఎంపిటిసి అఖిలేశ్ రెడ్డి, డైరక్టర్ తుంకి బిక్షపతి, నాయకులు పట్టా బాల నర్సింహా, బస్వారెడ్డి, దామోదర్ రెడ్డి, వీరేషం, లక్ష్మన్, ప్రసాద్, నేమూరి విష్ణుగౌడ్, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాజ్యాంగంపై దాడి చేస్తుంది

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్



**మహేశ్వరం, అక్టోబర్ 7 (జనం సాక్షి):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ రాజ్యాంగము రిజర్వేషన్లపై దాడి చేస్తుందాన్ని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ అన్నారు.మంగళవారం కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామంలో ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...రిజర్వేషన్లను అంతం చేయాలని బీజేపీ పార్టీ చూస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ హయంలో జల్ పల్లి మున్సిపాలిటీలో వేలాది దొంగ ఓట్లు నమోదు చేశారన్నారు.సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. బీజేపీ పార్టీ రిజర్వేషన్లను, రాజ్యాంగాన్ని తొలగించేలా కుట్రలు చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి,మహేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణా నాయక్, వైస్ చైర్మన్ యాదయ్య, డైరక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,రాజు,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఆలయాల సమస్యలను పట్టించుకోవడం లేదు

## మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం,అక్టోబర్7(జనంసాక్షి) :** మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న హిందూ ఆలయాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రధాన రహదారిని బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ...సూర్యగిరి ఎల్లమ్మ ఆలయానికి వెళ్ళే ప్రధాన రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత నెల రోజుల నుంచి ఎల్లమ్మ తల్లి దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు.ప్రతి మంగళవారం సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయానికి సుమారు పదివేల మంది భక్తులు దర్శించుకుంటారన్నారు. భారీ వర్షాల కారణంగా రహదారిపై పూర్తిగా వర్షపు నీరు నిలవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.ఒక వర్గం మెప్పుకోసం హిందువులపై వివక్ష చూపుతున్నరన్నారు.స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయం వరకు రెండు వరుసల రహదారిని నిర్మించాలని డిమాండ్ చేశారు.మహేశ్వరం నియోజకవర్గంలో అనేక చెరువులు కబ్జాలకు గురవుతున్నాయన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువులను కబ్జాలు చేశారని వాటిపై హైడ్రా అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్, మాజీ కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, రాజమోని రాజు,బాకీ విలాస్, శివకుమార్ గౌడ్, బీజేపీ నాయకులు రచ్చ లక్ష్మణ్, తలారి శ్రీను, శ్రీనివాస్ నాయక్, బరిగేల రాజు గౌడ్,జాపాల సుధాకర్, స్వామి గౌడ్, రవి నాయక్, శ్రీశైలం యాదవ్, మహేష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నీట్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన ఆదిత్య వర్ధన్‌కు అభినందనలు

**తాండూరు అక్టోబర్ 7(జనంసాక్షి)** నీట్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన ఆదిత్య వర్ధన్‌కు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అభినందనలు తెలిపారు.ప్రభుత్వ గురుకులలో చదివి ఈ మధ్యే జరిగిన నీట్లో ఉత్తమ ర్యాంక్ సాధించి కామినేని మెడికల్ కళాశాలలో ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించిన యాలాల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన బషీరాబాద్ సాక్షి విలేకరి నర్సిములు, పద్మ దంపతుల కుమారుడు ఆదిత్య వర్ధన్ ను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య తల్లిదండ్రులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.



## సిఐటియు హయత్ నగర్ కన్వీనర్‌గా చింతపల్లి కృష్ణయ్య ఎన్నిక






**హయత్ నగర్ (జనం సాక్షి) :** హయత్ నగర్ సర్కిల్ సిఐటియు జనరల్ బాడీ సమావేశము ఆటోనగర్ లోని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి వాటర్ ట్యాంక్ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ జనరల్ బాడికి ముఖ్య అతిథిలుగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు కిసరి నర్సిరెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పాలకవర్గాలు అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను సంఘటితంగా ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. కార్మిక వర్గ ఐక్యత తోనే విజయం సాధిస్తుందని, దానికి అనుగుణంగా కార్మిక వర్గం సంఘటితంగా పోరాడాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిఐటియు సర్కిల్ కన్వీనింగ్ కమిటీ 20 మందితో ఎన్నిక నిర్వహించారు. కన్వీనర్ గా చింతపల్లి కృష్ణయ్య, కమిటీ సభ్యులుగా ముషం నరహరి, నందగిరి ఆంజనేయులు, సుందర్ రావు, దయానంద్, ధనాజీ బ్బీరదర్, ఎస్ సుభద్ర, శ్రీదేవి, లింగం యాదవ్, లింగస్వామి, నవనీత, లక్ష్మమ్మ, సింహాద్రి, బొంగు అంజయ్య, నగేష్, చుక్కమ్మ, వజ్రమ్మ, నక్క అశోక్, ఈ నరసింహ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తుంకుంట మున్సిపాలిటీలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**శామీర్ పేట్ ( జనం సాక్షి) :** తూంకుంట పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి పురస్కరించుకొని వారి చిత్ర పటానికి మున్సిపల్ కమీషనర్ ఎం ఎన్ ఆర్ జ్యోతి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ మేనేజర్ శ్రీ శ్రవణ్ కుమార్, డిఈఈ సునీత, ఏఈ నిరిషా, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ సంఘం అలయ్ బలయ్ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్



**శామీర్ పేట్ ( జనం సాక్షి ) :** శామీర్ పేట్ లో మంగళవారం రోజు నిర్వహించిన నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్యా లయం వద్ద అలయ్ బలయ్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని నాయి బ్రాహ్మణులను శాలువా లతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణ కార్యాలయానికి ఉచిత విధ్యుత్ వచ్చేటట్లు చెయ్యడంతోపాటు తన నిధులతో బోర్ వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ల ఫోరమ్ అధ్యక్షులు చంద్ర శేఖర్ యాదవ్, నాయి సంఘం నాయకులు సత్యనారాయణ, కృష్ణ, ఓందాస్, రాకేష్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కేటిఆర్‌ని కలిసిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నిజాంపేట్ సెప్టెంబర్ 7( జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. పుట్టినరోజు పర్వదిన సందర్భంగా విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ నందినగర్ నివాసం చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంబిపూర్ కృష్ణను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను నిలబెడతాం



**బొంరాస్ పేట, అక్టోబర్ 7( జనం సాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ,జడ్పిటిసి, సర్పంచ్ స్థానాలకు సిపిఎం పార్టీ అభ్యర్థులను పోటీల్లో నిలబెడుతున్నట్లు వికారాబాద్ జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య,బుస్స చంద్రయ్య అన్నారు. మంగళవారం బొంరాస్ పేట మండలం తుంకిమేట్ల గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా పోరాటాల సారథి, నిరంతరం పేదలు రైతాంగం కార్మికుల సమస్యలపై పోరాటం చేసే కష్టజీవుల ఎర్రజెండా పార్టీ సిపిఎం తరపున కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని స్థానాలలో అభ్యర్థులు పోటీ చేయడం జరుగుతుంది కాబట్టి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నరసింహ,కృష్ణ,నరేష్, అశోక్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట ( జనంసాక్షి) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా శామీర్ పేట కు చెందిన దూడల వంశీ గౌడ్, దూడల యాదగిరి గౌడ్ వారి కుటుంబ సభ్యులు 25 కేజీల బియ్యం అంద జేయగా శామీర్ పేట కు చెందిన డీ జే వెంకటేష్ గౌడ్ అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## మాగంటి సునీతని కలిసిన కార్పొరేటర్లు



**ఖైరతాబాద్, అక్టోబర్ 07 (జనంసాక్షి)**
జూబ్లీహిల్స్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆకాంక్షించారు. మంగళవారం యూసఫ్ గూడా కార్పొరేటర్ రాజ్కుమార్ పటేల్, వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి, బుద్ధ నగర్ కార్పొరేటర్ కంది శైలజలు జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతని శ్రీనగర్ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందించి శాలువాతో సత్కరించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అఖండ మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# ఎంఎస్ ధోనితో ప్రత్యేకమైన మీట్ అండ్ గ్రీట్



**హైదరాబాద్, అక్టోబర్ 07 (జనంసాక్షి) :** ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) ఇండియా అందించే మెన్ ఆఫ్ ప్లాటినం బ్రాండ్ ఈ పండుగ సీజన్‌లో ఎంఎస్ ధోని సిగ్నేచర్ ఎడిషన్‌తో తిరిగి వచ్చింది. ఇది ఆధునిక ఐకాన్ శాశ్వత వారసత్వాన్ని ప్రతిబింబించే ఆభరణాల శ్రేణి. విలువైన ఆభరణాలలో స్వచ్ఛత అత్యున్నత ప్రమాణాలలో ఒకటైన 95% స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడిన ప్లాటినం సహజంగా తెల్లగా ఉంటుంది. ఇది ఎప్పుడూ వెలసి పోదు లేదా మసకబారదు. ప్రతి పీస్ కూడా శాశ్వతంగా ఉండేలా రూపొందించబడింది. అది సూచించే విలువల మాదిరిగానే. బలమైన, అరుదైన, శాశ్వతమైన, ప్లాటినం ఎంఎస్ ధోని కెరీర్‌ను నిర్వచించిన లక్షణాలను ప్రతిబింబిస్తుంది: కోలుకునే తత్వం, ప్రశాంతత, నిశ్శబ్ద విశ్వాసం. ఈ కలెక్షన్‌లో కొత్తగా చేర్చబడినవి ధోని ప్రయాణం, విలక్షణమైన శైలి భావన నుండి ప్రేరణ పొందాయి. అనుబంధం, బలాన్ని సూచించే స్కల్ప్చురల్ లింక్ బ్రాస్‌లెట్స్ మొదలుకొని కచ్చితత్వం, సూక్ష్మ నైపుణ్యాన్ని ప్రతిబింబించే డ్యూయల్-టోన్ పీసెస్ వరకు, ఈ డిజైన్లు మినిమలిస్ట్‌గా ఉన్నప్పటికీ స్టేట్‌మెంట్ మేకింగ్‌గా ఉంటాయి. క్లీన్ లైన్స్, పర్పస్‌ఫుల్ డిటేల్స్, ధోని సంతకం స్పష్టమైన చెక్కడం ఈ కలెక్షన్ లోని ప్రతి పీస్ ను కూడా వాటి అంతర్గత గొప్పతనానికి గుర్తుగా చేస్తాయి. లోతైన ప్రతీకవాదంతో సౌందర్య శుద్ధీకరణను మిళితం చేసే సామర్థ్యం ఈ కలెక్షన్‌ను మిగితా వాటితో విభిన్నంగా ఉంచుతుంది. ఇవి కేవలం శైలి కోసం ధరించే ఆభరణాలు కాదు, అవి వేటిని సూచిస్తాయి అనే వాటి కోసం. ధోని సిగ్నేచర్ ఎడిషన్ సొగసైనదిగా ఉన్నట్లే ఇవి కూడా జీవించే విలువల వ్యక్తిగత జ్ఞాపికగా అర్థవంతంగా ఉంటాయి.

# శ్రీమహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**కొడంగల్, అక్టోబర్ 07 (జనం సాక్షి) :** శ్రీమహర్షి వాల్మీకి జయంతిని వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం అంగడి రాయిచూరు అనుబంధ గ్రామము ధర్మపూర్ గ్రామంలో వాల్మీకి సోదరులు శ్రీమహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి ప్రత్యేక నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి.పకిరప్ప వాల్మీకి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి బోధించిన సత్యం, ధర్మం, సమానత్వం మార్గాలు మనకు శాశ్వత మార్గదర్శకం అని కొనియాడారు. కార్యక్రమంలో మల్లికార్జున్, చింటూ, రవి,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై పగిలిన భగీరథ



**ఘట్కేసర్ ,అక్టోబర్,07 (జనం సాక్షి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ప్రధాన రహదారి పై మిషన్ భగీరథ పైప్ పగిలి పోవడంతో పరిశీలిస్తున్న మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ప్రధాన రహదారి పై మిషన్ భగీరథ పైప్ పగిలిపోవడంతో గత చాలా కాలంగా నీరు వృధాగా పోతున్న విషయం స్థానికుల ద్వారా తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే మరమ్మతులు చేసి, నీరు వృధాగా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తెలుపగా సానుకూలంగా స్పందించిన సంబంధిత అధికారులు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడపొల్ల మల్లేష్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు వెంకట నారాయణ, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, నాయకులు సత్తి రెడ్డి, ఆంజనేయులు , వర్క్ ఇన్స్పెక్టర్ రాకేష్ ,మిషన్ భగీరథ ఎఇ , హెచ్ ఆర్ డి సి అధికారులు, మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి నిరసనగా కోవొత్తులతో నిరసన



**తాండూరు అక్టోబర్ 7(జనంసాక్షి)**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పైన జరిగిన దాడికి నిరసనగా కోవొత్తులతో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని టీజేఎస్ నాయకులు సాంబూరు సోమశేఖర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పైన సోమవారం జరిగిన దాడికి నిరసనగా మంగళవారం పట్టణంలో ని అంబేద్కర్ విగ్రహం ఎదురు గా తాండూరు సెక్యులర్ వాదుల సమక్షంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవొత్తుల ప్రదర్శన చేసి మానవతావాదులు, సెక్యులర్ వాదులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా టీజేఎస్ నాయకులు సాంబూరు సోమశేఖర్ తోపాటు పలువురు మాట్లాడుతూ సనాతన ధర్మం వెయ్యి తలల విషపు నాగులాంటిదని ఇది ఫాసిస్టు లక్షణాలను కలిగి ఉండి సమాజంలోని అన్ని ప్రజాస్వామ్యపు అంగాలను కబళిస్తుందని పేర్కొన్నారు. .కజురహో టెంపుల్ తీర్పు 20 రోజులగా జరుగుతున్న ప్లాన్ లో భాగంగా సోమవారం జరిగినా దాడిని మనం అర్థం చేసుకోవాలి. న్యాయస్థానాలు వెలువరించిన తీర్పులను విమర్శించే హక్కు సమీక్ష చేసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని కానీ దాడి చేసే పిచ్చి ఆలోచన టెర్రరిస్టులకే ఉంటుందని తెలిపారు. ఈ భారతదేశంలో ఉన్నటువంటి హిందువులు మతోన్మాదులు కారని సనాతన వాదులు అంతకంటే కాదు అని వారు ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు ఈ భారత రాజ్యాంగం పట్ల విశ్వాసం కలిగి ఉన్నవాళ్లు కానీ సనాతన వాదులుగా చెప్పుకుంటున్న కొందరు దేశద్రోహులు పాకిస్తాన్ టెర్రరిస్టుల కంటే దుర్మార్గమైన వారు అని తెలిపారు. భారతదేశంలోని ప్రజాస్వామిక వాదులు ఇలాంటి చర్యలను సమర్థించాలని ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా ఏకమై నిరసన గలాన్ని వినిపించడమే ఉదాహరణ అన్నారు. న్యాయవ్యవస్థను కబలిస్తుంది న్యాయ వ్యవస్థను కాపాడుకోకపోతే రేపు మన దగ్గరికి వచ్చి మనల్ని కబలిస్తుంది అని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నాయకులు సాంబూరు సోమశేఖర్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రయ్య ,తాండూరు ప్రముఖ న్యాయవాది కె గోపాల్ , సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ ,టీఎస్ ఎంహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహబ్ ,అంజాద్ అలీ పాషా,యాసర్, న్యాయవాదులు అరుణ్ నాయక్ ఫయాజ్ అరుణ్ రాజ్, నాయకులు శ్రీకాంత్, నవీన్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ ట్రాఫిక్ సమస్యలపై అధికారులను కలిసిన ఆర్డబ్ల్యూఎఫ్



**రాజేంద్రనగర్, అక్టోబర్7(జనం సాక్షి)** మణికొండ మునిసిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని వినాయక్ నగర్ కాలనీవాసులు ఆల్ కాలనీ స్పెషల్ అధ్యక్షుడు వంశీ దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం కాలనీ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, వంశీకి వినాయక్ నగర్ కాలనీ సమస్యలపై వివరిస్తూ భారీ వర్షాల సమయంలో ట్రాఫిక్ రద్దీ, భారీ వర్షాల సమయంలో ట్రాఫిక్ రద్దీ నీరు నిలిచిపోవడం వంటి సమస్యపై, అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నంబర్ 13 నుండి బీఆర్సీ వరకు కనెక్టివిటీ రోడ్డు లో ట్రాఫిక్ సమస్య, అంతర్గత రోడ్లపై భారీ వాహనాలను నియంత్రించడం, హెచ్‌ఆర్డిసి ఎల్ హెచ్చరించినా, బీఆర్సి రోడ్డు పని సమయంలో పూర్తి కాని బుల్కాపూర్ నాలా, ఖాజాగూడ సరస్సు ముష్కిన్ చెరువులను కలిపే కల్వర్టుల నిర్మాణం, వర్షాల సమయంలో నీరు నిలవడానికి కారణమైందని పలు సమస్యలపై వారు వివరించారు. ఈ సమస్యల ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చామని త్వరలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అధికారులను కలిసిన ఆర్డబ్ల్యూఎఫ్**

ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ ఆర్డబ్ల్యూఏ ఆఫ్ మణికొండ బృందం ట్రాఫిక్ అధికారులతో సమావేశమయ్యారు. మణికొండలోని వివిధ కాలనీలలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ రద్దీ సమస్యలు ఆక్రమణ తొలగింపు తదితర అంశాలపై చర్చించారు. సైబరాబాద్ మాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఎసిపి చంద్ర శేఖర్ రెడ్డి , నార్సింగి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. ఆంజనేయులు , ఎస్ఐ రాజేష్ గౌడ్ , ట్రాఫిక్ అదనపు ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ , వారి సిబ్బందితో కలిసి అలకాపూర్ టౌన్‌షిప్, వినాయక నగర్, బిఆర్ సి రోడ్, ఆంధ్రా బ్యాంక్ సర్కిల్, ప్రేరణ ఆసుపత్రి సమీపంలోని ఎల్లమ్మ ఆలయం వంటి కీలక ప్రదేశాలను సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా, ఫెడరేషన్ అధ్యక్షుడు ఎ. వంశీ ఈ ప్రాంతాలలో నివాసితులు ఎదుర్కొంటున్న ప్రధాన ట్రాఫిక్ అడ్డంకులు సవాళ్లను వివరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనించి, ట్రాఫిక్‌ను సులభతరం చేయడానికి ఆక్రమణలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు త్వరలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఫెడరేషన్ కోశాధికారి రవీందర్ రెడ్డి , ఉపాధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి , ఆర్గనైజింగ్ కార్యదర్శులు శంకర్ దేవ్ , బాబు రావు , శ్రీధర్,ఈసి సభ్యులు డాక్టర్ అవినాష్ , డెండి శ్రీనివాస్ రెడ్డి , రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐపై దాడి చేయడం దారుణం

## చేవెళ్ల కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు



**చేవెళ్ల, అక్టోబర్ 07 (జనంసాక్షి)** భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై దాడి చేయడమంటే రాజ్యాంగంపై దాడి చేయడమేనని చేవెళ్ల కోర్టు న్యాయవాదులు ఆరోపించారు. మంగళవారం చేవెళ్ల బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ముకురమ్ నర్సిములు ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎట్టి సందర్భంలోనూ సహించబోమని హెచ్చరించారు. సనాతన ధర్మం ముసుగులో రాజ్యాంగాన్ని అవమానించేలా దేశ అత్యున్నత పదవుల్లో ఒకరైన సీజేఐపై షూతో దాడికి యత్నించడం దారుణమని మండిపడ్డారు. నిందితుడు న్యాయవాది రాకేష్ కిషోర్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను కాపాడటానికి ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కోర్ట్ బహిష్కరణలో చేవెళ్ల బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఈ.రవీందర్ రెడ్డి, లైబ్రేరియన్ పి.మల్లేష్, స్పోర్ట్స్ సెక్రటరీ ఏ.ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ తలారి ప్రకాశం, ఈశ్వరయ్య, సీహెచ్ రవీందర్, ఎం.శివరాజ్, ప్రదీప్ రెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కే.కుమార్, న్యాయవాదులు బిర్ల వెంకటేశం, యాది రెడ్డి, ఎన్.చంద్ర శేఖర్, సురేష్, నాగి రెడ్డి, జైపాల్, తాజుద్దీన్, దేవర గౌతమ్ రెడ్డి, రోజా రెడ్డి, విటలయ్య,రాజశేఖర్, గోపాల్ గౌడ్, శ్రీనివాస్, సుదర్శన్, ఆనంద్, మహేష్, సతీష్, లోకేశ్వరి, స్వప్న, ప్రవీణ, పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఆర్.టి.ఐ అవగాహన సదస్సులు నిర్వహించాలి

## తాడూరి గగన్ కుమార్



**కాప్రా అక్టోబర్ (జనం సాక్షి ) :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఆర్.టి.ఐ వారోత్సవాలు నిర్వహించాలని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కోరారు. సమాచార హక్కు చట్టం -2005 వారోత్సవాల్లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఈ నెల 5 నుంచి 12వ తేదీ వరకు సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి, విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా, డివిజన్, మండల, సర్కిల్ మున్సిపల్ స్థాయి కార్యాలయాల వారీగా అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలోని ఏఏ కార్యాలయాల్లో ఎప్పుడు సదస్సులు నిర్వహిస్తారని సమాచారాన్ని ముందుగా ప్రజలకు తెలియజేయాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం ఈనెల 5వ తారీఖు నుండి 12వ తారీకు వరకు వారోత్సవాల సదస్సు నిర్వహించాలని అనుకున్నప్పుడు 5వ తారీఖున ముందే ప్రింట్ మీడియా అండ్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసి ఉంటే బాగుండేదన్నారు. ఎనిమిది రోజుల వారోత్సవాలు భాగంగా ప్రస్తుతం మూడవరోజు పూర్తయిందని, మిగిలిన ఐదు రోజులలో జిల్లాలలో ఏ ఏ కార్యాలయాలలో సదస్సు నిర్వహిస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పష్టమైన వివరాలతో వారోత్సవ సదస్సులు నిర్వహించాలని ఆయన కోరారు.

# నీట్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన ఆదిత్య వర్ధన్‌కు అభినందనలు



**తాండూరు అక్టోబర్ 7(జనంసాక్షి)** నీట్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన ఆదిత్య వర్ధన్‌కు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ గురుకులలో చదివి ఈ మధ్యే జరిగిన నీట్లో ఉత్తమ ర్యాంక్ సాధించి కామినేని మెడికల్ కళాశాలలో ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించిన యాలాల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన బషీరాబాద్ సాక్షి విలేకరి నర్సిములు, పద్మ దంపతుల కుమారుడు ఆదిత్య వర్ధన్ ను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య తల్లిదండ్రులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# సిఐటియు హయత్ నగర్ కన్వీనర్‌గా చింతపల్లి కృష్ణయ్య ఎన్నిక






**హయత్ నగర్ (జనం సాక్షి) :** హయత్ నగర్ సర్కిల్ సిఐటియు జనరల్ బాడీ సమావేశము ఆటోనగర్ లోని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి వాటర్ ట్యాంక్ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ జనరల్ బాడికి ముఖ్య అతిథిలుగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు కిసరి నర్సిరెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పాలకవర్గాలు అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను సంఘటితంగా ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. కార్మిక వర్గ ఐక్యత తోనే విజయం సాధిస్తుందని, దానికి అనుగుణంగా కార్మిక వర్గం సంఘటితంగా పోరాడాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిఐటియు సర్కిల్ కన్వీనింగ్ కమిటీ 20 మందితో ఎన్నిక నిర్వహించారు. కన్వీనర్ గా చింతపల్లి కృష్ణయ్య, కమిటీ సభ్యులుగా ముషం నరహరి, నందగిరి ఆంజనేయులు, సుందర్ రావు, దయానంద్, ధనాజీ బ్బీరదర్, ఎస్ సుభద్ర, శ్రీదేవి, లింగం యాదవ్, లింగస్వామి, నవనీత, లక్ష్మమ్మ, సింహాద్రి, బొంగు అంజయ్య, నగేష్, చుక్కమ్మ, వజ్రమ్మ, నక్క అశోక్, ఈ నరసింహ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# తుంకుంట మున్సిపాలిటీలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**శామీర్ పేట్ ( జనం సాక్షి) :** తూంకుంట పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి పురస్కరించుకొని వారి చిత్ర పటానికి మున్సిపల్ కమీషనర్ ఎం ఎన్ ఆర్ జ్యోతి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ మేనేజర్ శ్రీ శ్రవణ్ కుమార్, డిఈఈ సునీత, ఏఈ నిరిషా, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణ సంఘం అలయ్ బలయ్ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్



**శామీర్ పేట్ ( జనం సాక్షి ) :** శామీర్ పేట్ లో మంగళవారం రోజు నిర్వహించిన నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్యా లయం వద్ద అలయ్ బలయ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని నాయి బ్రాహ్మణులను శాలువా లతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణ కార్యాలయానికి ఉచిత విద్యుత్ వచ్చేటట్లు చెయ్యడంతోపాటు తన నిధులతో బోర్ వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ల ఫోరమ్ అధ్యక్షులు చంద్ర శేఖర్ యాదవ్, నాయి సంఘం నాయకులు సత్యనారాయణ, కృష్ణ, ఓందాస్, రాకేష్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్‌ని కలిసిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నిజాంపేట్ సెప్టెంబర్ 7( జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. పుట్టినరోజు పర్వదిన సందర్భంగా విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ నందినగర్ నివాసం చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంబిపూర్ కృష్ణను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి,అక్టోబర్ 7(జనంసాక్షి) :** వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సిసి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కాంట్రాక్టర్లకు సూచించారు.వినాయక్ నగర్ డివిజన్ లోని నవభారత్ స్కూల్ నుంచి డీఏవీ స్కూల్ వరకూ 48 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, వినాయక నగర్ లో రెండు వీధులలో రూ 23 లక్షలతో సిసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు, అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి రేణుక నగర్ లో జరుగుతున్న బాక్స్ డ్రైనేజీ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓం ప్రకాష్,మంగేష్, సాయిసురేష్,గోపినాథ్, శంకర్, సాయిరాం, లక్ష్మీ, సుశీల, శ్రీధర్, సంతోష్, జ్యోతిర్మయి, కాంగ్రెస్ నాయకులు పిట్టల శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు ఈఈ లక్ష్మణ్,డీఈ లౌక్య,ఏఈ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ లో వరద నీటి ప్రవాహానికి శాశ్వత పరిష్కారం

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం (జనంసాక్షి):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన వరద నీటి ప్రవాహం కొరకు శాశ్వత పరిష్కారం దిశగా బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్ డిఈ రూపా, ఏ ఈ శ్రవంతి, స్థానిక కాలనీ వాసులు పరమేష్ రెడ్డి, మధు, రమేష్, ప్రతాప్ రెడ్డి, అశోక్ రెడ్డి, సోమయ్య, సారంగఫాణి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**దోమ అక్టోబర్ 07 జనం సాక్షి :** స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా రేపు ఉదయం 11 గంటలకు దోమ,పరిగి రోడ్ లోని ఎస్.జీ గార్డెన్ లో బీఆర్ఎస్ దోమ మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామనీ దోమ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డితో పాటు మండల మాజీ ప్రజాప్రతినిధులు సైతం హాజరు అవుతారన్నారు.కావున దోమ మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు హాజరై స్థానిక సంస్థల ఎన్నికలపై జరిగే చర్చలో పాల్గొనాలని ఆయన కోరారు.